క్లుప్తంగా

8న రౌండ్‌టేబుల్ సమావేశం

రాయచోటి అర్బన్ : దళితులపై కొనసాగుతున్న దాడులపై చర్చించేందుకు ఈనెల 8న పట్టణంలో రౌండ్‌టేబుల్ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు డీహెచ్‌పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మండెం సుధీర్‌కుమార్ తెలిపారు. ఇటీవల కాలంలో దళిత, గిరిజనులు, ముస్లిం, మైనార్టీల పైన దాడులు అధికమయ్యాయన్నారు. దాడుల నివారణపై స్థానిక ఎన్‌జీఓ హోంలో నిర్వహించే సమావేశానికి అన్ని రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, విద్యార్థి, యువజన సంఘాలు, ఉద్యోగులు, మేధావులు, అభ్యుదయవాదులు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

దుర్గమ్మకు వెండి వస్తువుల వితరణ

సిద్దవటం : ఏపీఎస్పీ 11వ బెటాలియన్‌లోని శ్రీ దుర్గామాత ఆలయానికి కడప అన్నపూర్ణ జ్యువెలర్స్ అధినేత ఎల్. శివనరసింహాచారి అమ్మవారికి వెండి వస్తువులను వితరణ చేశారు. ఈ సందర్భంగా దుర్గా మాత అమ్మవారికి వెండి పళ్లెం, చెంబు, నామాలు, కళ్లు, ముక్కుపుడకలను కమాండెంటు శ్రీనివాసరావు సతీమణి భాగ్యలత చేతుల మీదుగా అమ్మవారికి సమర్పించామని ఆయన తెలిపారు.

ఆర్‌ఓ ప్లాంట్లకు స్థల పరిశీలన

రైల్వేకోడూరు రూరల్ : మండలంలోని అనంతరాజుపేట పంచాయతీ తూర్పుపల్లె, రామయ్యపాళెం ఎస్టీ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేయనున్న ఆర్ ప్లాంట్లకు జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి గురువారం స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు శుద్ధి చేయబడిన తాగునీరు అందించేందుకు రైల్వేకోడూరు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు, రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిలు చొరవ చూపారన్నారు. వారి కృషి ఫలితంగా రెండు గ్రామాల్లో ఆర్‌ఓ ప్లాంటులను ఏర్పాటు చేయడానికి స్థల పరిశీలన చేస్తున్నామన్నారు. వీలైనంత త్వరగా ప్లాంటు నిర్మాణాలు చేసి ప్రారంభిస్తామన్నారు. కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ రమేష్, నాయకులు అమర్‌నాథ్‌రెడ్డి, దేశు రవీంద్రారెడ్డి, ఆకేపాటి చంద్రారెడ్డి, గిరిజన నాయకులు చంద్రా తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ఆవిర్భావ దినోత్సవం

రాయచోటి టౌన్ : రాయచోటిలో భారతీయ జనతా పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గురువారం రాయచోటి పట్టణంలోని ఎన్‌జీఓ హోంలో ఇంటెలెక్చువల్ సెల్ మెంబర్ డాక్టర్ శ్రీనివాసరాజు ఆధ్వర్యంలో పార్టీ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఆనందగజపతి రాజు, నగర అధ్యక్షుడు నిర్మల్‌కుమార్, జానం బాలాజీ యాదవ్, రవీంద్రరాజు, గ్రామీణ మండల అధ్యక్షుడు వెంకట్రామరాజు, బత్తల హరి బాబు, అనిల్ పాల్గొన్నారు.

రాజంపేటలో..

రాజంపేట టౌన్ : స్థానిక పాత బస్టాండు సర్కిల్‌లో గురువారం భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆ పార్టీ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పోతుగుంట రమేష్‌నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఆ పార్టీ నాయకులు ఒకరికొకరు తినిపించుకొని తమ ఆనందాన్ని పంచుకున్నారు. బీజేపీ నాయకులు విజయేంద్ర బాబు, ఆదినారాయణ, నాగరాజు, సుభద్ర, తోట నగేష్, రేణుప్రసాద్, గాదెల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

నేడు రాములోరి కల్యాణం

రాజంపేట టౌన్ : మండలంలోని తుమ్మల అగ్రహారంలో సీతారాముల కల్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అందులో భాగంగా అగ్రహారం గ్రామానికి చెందిన అదమరాజు శ్రీనివాసరాజు, సాధన దంపతుల ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం 6:30 గంటల నుంచి రాత్రి 8:30 గంటల వరకు స్వామి వారి కల్యాణ క్రతువును ఆలయ ప్రధాన అర్చకులు సోమయాజుల సుబ్రమణ్యశర్మ, నరసింహాశర్మ నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. అనంతరం యంట్లూరు శ్రీనివాసరాజు ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం ఉంటుందని తెలిపారు.

ప్రపంచ సాహితీ ఉత్సవాలకు చంద్రశేఖర్‌కు ఆహ్వానం



రైల్వేకోడూరు రూరల్ : ఈ నెల 9, 10వ తేదీల్లో తిరుపతిలోని మహతి ఆడిటోరియంలో అంతర్జాతీయ ప్రమాణాల సంస్థ (ఐఎస్‌ఓ) గుర్తింపు పొందిన అంతర్జాతీయ సాహిత్య, సాంస్కృతిక, సామాజిక సేవా సంస్థ శ్రీశ్రీ కళా వేదిక ఆధ్వర్యంలో ప్రపంచ తెలుగు సాహితీ బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. 48 గంటల పాటు నిర్వహించే ఈ కార్యక్రమానికి తనకు ఆహ్వానం అందినట్లు విశ్రాంత సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు తమిదపాటి చంద్రశేఖరం తెలిపారు.

'పెనగలూరు నుంచి రాయచోటికి బస్సు సర్వీసు'

పెనగలూరు : పెనగలూరు నుంచి రాయచోటికి నేరుగా ఆర్టీసీ బస్సు సౌకర్యం త్వరలో ఏర్పాటు చేయనున్నట్లు జెడ్పీటీసీ సుబ్బరాయుడు తెలిపారు. అన్నమయ్య జిల్లా ఆర్టీసీ ఆర్‌ఎంతో బస్సు విషయమై చర్చించినట్లు ఆయన తెలియజేశారు. కచ్చితంగా పెనగలూరు నుంచి రాయచోటికి బస్సును ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చినట్లు వారన్నారు. ఉదయం 8.30 గంటలకు పెనగలూరులో నుంచి మొదలవనున్నట్టు చెప్పారు. దీంతో ప్రయాణీకులకు జిల్లా కేంద్రానికి వెళ్లేందుకు వీలుగా ఉంటుందన్నారు.

మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

- ఇది మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం
- సంబేపల్లె మూడవ విడత ఆసరా సదస్సులో ఎమ్మెల్యే గడికోట



సంబేపల్లె: లబ్ధిదారులకు మెగా చెక్కును అందిస్తున్న ఎమ్మెల్యే గడికోట



చిన్నమండెం: మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

సంబేపల్లె : మహిళల సాధికారతే లక్ష్యంగా జగన్‌పాలన జరుగుతోందని అన్నమయ్య జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే జి.శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఆసరా కార్యక్రమాన్ని ఎంపీపీ నాగశ్రీలక్ష్మీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పాదయాత్రలో అక్క చెల్లెమ్మలకు జగనన్న ఇచ్చిన హామీ వైఎస్‌ఆర్ ఆసరా నేడు మూడు విడతలగా చెల్లించినట్టు తెలిపారు. చంద్రబాబు ఎన్నికల సమయంలో భేషరతుగా డ్వాక్రా రుణమాఫీ చేస్తానని చెప్పి అమలు చేయక పసుపు, కుంకుమ పేరుతో మభ్యపెట్టారన్నారు. జగన్ తన సుదీర్గ పాదయాత్రలో అక్కచెల్లెమ్మల కష్టాలను చూసి ఎన్నికల నాటికి ఆయా సంఘలాకు బ్యాంక్‌లలో ఉన్న రుణాన్ని నాలుగు విడతలుగా మాఫీ చేస్తానని ఇచ్చిన హామీని నేడు అమలు చేస్తున్నామన్నారు. సంబేపల్లె మండలంలో మూడవ విడతలో 543 సంఘాలకు రూ.4.65 కోట్లు లబ్ధి చేకూరిందన్నారు. అనంతరం వైఎస్‌ఆర్ ఆసరా మెగా చెక్కును స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో మాజీ డీసీఎంఎస్ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్‌రెడ్డి, ఎంపీపీ నాగశ్రీలక్ష్మీ, రాష్ట్ర కార్యదర్శి చిదంబరరెడ్డి, జెడ్పీటీసీ కవిత, మండల కన్వీనర్ ఉదయకుమార్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ ఉపేంద్రనాథ్‌రెడ్డి,ఆనంద్‌రెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, డ్వాక్రా సంఘాల సభ్యులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ సీమల అభివృద్ధే లక్ష్యం

గ్రామ సీమల అభివృద్ధి కోసం నిధులు వెచ్చిస్తున్నామని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని రెడ్డివారిపల్లె పంచాయతీ సీఎం కొత్తపల్లెకు డీఎంఎఫ్ నిధులతో నిర్మించిన సిమెంట్ రోడ్డు డీసీఎంఎస్ చైర్మన్ మాజీ ఆవుల విష్ణువర్ధన్‌రెడ్డిలతో కలిసి ప్రారంభించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి గ్రామల అభివృద్ధిపై ప్రత్యేక చూపుతున్నరన్నారు.

నాడు– నేడుతో మారిన ప్రభుత్వాసుపత్రుల రూపురేఖలు

పేదలకు మెరుగైన వైద్యసేవలు అందించడమే జగన్ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్మే శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని దేవపట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రూ. 21.16 లక్షలతో, సంబేపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రూ. 29.44 లక్షల నిధులతో పూర్తయిన అభివృద్ధి పనులను ఆయన ప్రాంభించారు.

జగనన్న పాలనలో వెల్లివిరుస్తున్న మహిళా సంక్షేమం

చిన్నమండెం : జగనన్న పాలనలో మహిళా సంక్షేమం వెల్లివిరుస్తోందని వైఎస్‌ఆర్‌సీపీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రమైన చిన్నమండెంలో జరిగిన మండల మూడవ విడత వైఎస్‌ఆర్ ఆసరా సదస్సులో జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ దేవనాథరెడ్డితో కలిసి శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ డ్వాక్రా అక్కచెల్లెమ్మలకు ఇచ్చిన మాటను జగనన్న మాట నిలబెట్టుకున్నారన్నారు. వైఎస్‌ఆర్ ఆసరా మూడవ విడతలో చిన్నమండెం మంలంలోని 524 సంఘాలకు రూ.3.76 కోట్లు జమ అవుతోందన్నారు. మహిళా సాధికారతలో దేశంలోనే సీఎం జగన్ ఆదర్శంగా నిలుస్తున్నారని ఆయన పేర్కొన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే జిల్లా కేంద్రాన్ని మరో చోటికి తీసుకెళ్తుంటే చూస్తూ ఊరుకుంటామా అని శ్రీకాంత్‌రెడ్డి హెచ్చరించారు. చంద్రబాబుకు నిజంగా ప్రజల్లో విశ్వాసం ఉంటే ఎందుకు ఎవరితో పొత్తు లేకుండా ఎన్నికలలో పోటీ చేయరని శ్రీకాంత్‌రెడ్డి ప్రశ్నించారు. అనంతరం వైఎస్‌ఆర్ ఆసరా మెగా చెక్కును లబ్ధిదారులకు అందజేశారు. అంతకుముందు జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ దేవనాథరెడ్డి, మాజీ సర్పంచ్ అమ్మాజీ, సింగిల్ విండో అధ్యక్షుడు గోవర్ధన్‌రెడ్డి, సర్పంచ్ నజీర్ మాట్లాడారు. కార్యక్రమంలో బాబురెడ్డి, సర్పంచ్ ముసల్‌రెడ్డి, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ రమణ, మండల ఉపాధ్యక్షుడు ఏజాస్‌అలీఖాన్, కోఆప్షన్ మెంబర్ గౌస్‌సాబ్, జిల్లా విజిలెన్స్ కమిటీ మెంబర్ అంజనప్ప, ఎంపీటీసీలు రమేష్, వెంకటప్పనాయుడు, శ్యామ్‌చంద్ర, రెడ్డప్ప, రమణ, శ్రీరాములు, నరసయ్యస్వామి, సర్పంచులు లోకేశ్వర్‌రెడ్డి, లక్ష్మీరెడ్డి, జగన్నాథ్‌రెడ్డి, దామోదర్, రమణ, అఫ్రోజ్, మాజీ సర్పంచులు అమ్మాజీ, బాచి, పీడీ సత్యనారాయణ, ఏపీఎం దేవసేన, వైఎస్‌ఆర్‌సీపీ నాయకులు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

మహాభారత కార్యక్రమం సంస్కృతికి నిలయాలు

మహాభారత యజ్ఞ కార్యక్రమం భారతీయ సంస్కృతికి నిలయాలు అని ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. గురువారం మండల పరిధిలోని కేశాపురం గ్రామం రెడ్డివారిపల్లెలో జరుగుతున్న మహాభారత యజ్ఞ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహాభారత కార్యక్రమాన్ని కొంతసేపు ఆయన వీక్షించారు. అనంతరం మండల పరిధిలోని చిన్నమండెం, చాకిబండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సీఎం జగన్ ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన విలేజ్ హెల్త్ క్యాంపు కార్యక్రమంపై వైద్యాధికారులతో చర్చించారు.

కనుల పండువగా సీతారాముల కల్యాణం

రాజంపేట రూరల్ : శ్రీ రామ నవమి వేడుకలు గురువారం 8వ రోజుకు చేరుకున్నాయి. పట్టణంలోని ఎర్రబల్లిలో సీతారాముల కల్యాణాన్ని మున్సిపల్ కౌన్సిలర్ రేనాటి రాఘవేంద్రవర్మ ఆధ్వర్యంలో గురువారం రాత్రి వైభవంగా నిర్వహించారు. కల్యాణ వేడుకలో జెడ్పీ చైర్మన్ ఆకేపాటి అమరనాథరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ వేడుకలలో మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాసులరెడ్డి, వైస్ చైర్మన్ మర్రి రవికుమార్, కౌన్సిలర్‌లు పోలా వెంకటరమణారెడ్డి, పెనిగలపాటి పెంచలయ్యానాయుడు, నాయకులు నవీన్ గుప్తా, రాఘవరెడ్డి వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా వేడుకగా గ్రామోత్సవం జరిపారు. మండల పరిధిలోని భువనగిరిపల్లెలో 8వ రోజు శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి అవతారంలో సీతారాములను ప్రత్యేకంగా అలంకరించారు.



శ్రీదేవి,భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి అలంకారంలో రాములవారు

పక్కా గృహాలను పూర్తి చేయించండి



సచివాలయ సిబ్బందితో సమీక్షిస్తున్న ఈఓపీఆర్డీ పులిరామ్‌సింగ్

సిద్దవటం : రాష్ట్ర ప్రభుత్వం లబ్ధిదారులకు మంజూరు చేసిన పక్కా గృహాలను త్వరితగతిన పూర్తి చేయించేందుకు చర్యలు తీసుకోవాలని సచివాలయ సిబ్బందికి ఈఓపీఆర్‌డీ బి.పులిరామ్‌సింగ్ సూచించారు. మండల కేంద్రమైన సిద్దవటంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో గురువారం జగనన్న పక్కాగృహాలపై ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న కాలనీలో అన్ని రకాల సదుపాయాలను కల్పించామని లబ్ధిదారులు గృహాలను త్వరితగతిన నిర్మించుకుంటే వారికి నిధులు సకాలంలో మంజూరు చేస్తామన్నారు. సచివాలయ సిబ్బందికి కేటాయించిన పక్కా గృహాల లక్ష్యాలను పూర్తి చేయించేందుకు లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో జంగాలపల్లె కార్యదర్శి సుప్రజ, డిజిటల్ అసిస్టెంటు మృణాళిని, వెల్ఫేర్ అసిస్టెంటు డేవిడ్, ఇంజనీరింగ్ అసిస్టెంటు శ్రీకర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా హనుమాన్ శోభాయాత్ర



శోభయాత్ర నిర్వహిస్తున్న దృశ్యం

రాజంపేట టౌన్ : పట్టణంలోని గురువారం హనుమాన్ శోభాయాత్రను గురువారం ఘనంగా నిర్వహించారు. వీహెచ్‌పీ, భజరంగ్‌దళ్ ప్రతినిధులు వర్థిబోయిన శ్రీధర్, పెంచర్‌రెడ్డి, రెడ్డయ్యరాజు ఆధ్వర్యంలో పట్టణంలోని ఎల్లమ్మ ఆలయం నుంచి ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద ఉన్న రామాలయం వరకు శోభాయాత్ర సాగింది. ఈ సందర్భంగా బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ పార్లమెంటరీ అధికార ప్రతినిధి సాయిలోకేష్, బీజేపీ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పోతుగుంట రమేష్‌నాయుడు పాల్గొన్నారు. కార్యక్రమంలో వీహెచ్‌పీ, బీజేపీ నాయకులు శ్రీనివాసులునాయుడు, రమణారెడ్డి, పీ.పామయ్య, పోకల ప్రభాకర్, పట్టుపోగుల ఆదినారాయణ, సునీత, జీకే.నాగరాజు తదితరులు పాల్గొన్నారు. శోభాయాత్ర వెంబడి గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఇంటి వద్దకే మెరుగైన వైద్యం

- దేశంలోనే మొదటిసారి మన రాష్ట్రంలోనే
- యల్లాయపల్లెలో ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌ను ప్రారంభించిన ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు



ప్రారంభిస్తున్న ప్రభుత్వవిప్ కొరముట్ల, వైద్య సిబ్బంది

ఓబులవారిపల్లె : గ్రామీణ ప్రాంతంలో పేద ప్రజలకు ఇంటివద్దకే మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతో సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని తీసుకొచ్చారని ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. గురువారం యల్లాయపల్లి పంచాయతీ వైఎస్సార్ విలేజ్ క్లీనిక్‌లో ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌ను ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీర్ఘకాలిక వ్యాధులతో ఇబ్బందులు పడుతున్నారని వారికి ఫ్యామిలీ డాక్టర్ ద్వారా ఇంటివద్దకే ఉచిత వైద్య సేవలు, మందులు అందిస్తారన్నారు. ప్రతి సచివాలయ పరిధిలో ఏర్పాటు చేసిన విలేజ్ క్లినిక్ వద్ద 104 వాహనంతోపాటు వైద్యాధికారి 15 రోజులకు ఒకసారి గ్రామంలో పర్యటిస్తారని తెలిపారు. డయాగ్నోస్టిక్, ర్యాపిడ్ కిట్స్, 67 రకాల మందులు అందుబాటులో ఉంటాయన్నారు. ప్రపంచంలో అభివృద్ధి చెందిన దేశాలలో మాత్రమే ఇటువంటి వైద్య సేవలు అందిస్తున్నారని, ఇతర రాష్ట్రాలకు ఫ్యామిలీ డాక్టర్ ఆదర్శమవుతుందని అన్నారు. వైద్య, విద్యారంగాలలో రాష్ట్ర ముఖ్యమంత్రి విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చారని, ప్రభుత్వ ఆసుపత్రులో ఏ పోస్టు ఖాళీగా ఉండరాదనే లక్ష్యంతో దాదాపు 49వేల మందికి పైగా వైద్య సిబ్బందిని నియమించారన్నారు. కార్యక్రమంలో ఏపీటీడీసీ డైరెక్టర్ వత్తలూరు సాయి కిషోర్ రెడ్డి, ముక్కా మధుసూదన్‌రెడ్డి, పాములూరి రామిరెడ్డి, మాజీ ఎంపీపీ తమ్మెద తిరుపాల్, సర్పంచ్ పోలి పాపిరెడ్డి, రాజంపేట డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ సానె శేఖర్, వైద్యాధికారులు గురు మహేష్, దేవేంద్రరెడ్డి, రాజశేఖర్, రూప, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నివాళి

చిట్వేలి : మండలంలోని గుడ్లవారిపల్లి గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు బత్తిన పెద్దగుండాల్ రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. గురువారం ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా టూరిజం డైరెక్టర్ గుంటిమడుగు సుధాకర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

నిబద్ధత, పారదర్శకతతో పాలన

రైల్వేకోడూరు అర్బన్ : నిబద్ధత, పారదర్శకతతో పాలన సాగుతోందని అందుకే గ్రామాలలో ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని ప్రభుత్వ విప్ కొరముట్ల తెలిపారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో జగనన్నే మా భవిష్యత్ పోస్టర్లను విడుదల చేసి నాయకులు, కార్యకర్తలు, గృహసారథులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి పేదవాడి భవిష్యత్‌కు భరోసా కలగాలంటే జగనన్న పాలన ఉండాలని తెలిపారు. పేదలు, మహిళలు బడుగు, బలహీనవర్గాల కోసం ఎటువంటి మధ్యవర్తిత్వం, లంచాలు లేకుండా రూ.3లక్షల కోట్లు పేదలకు చేరాయన్నారు. ఈనెల 7వ తేదీ 20 వరకు జరిగే జగనన్నే మా భవిష్యత్, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాలలో భాగంగా ప్రతి గడపకు చేరుకొని ప్రజలకు జగనన్న పాలన గురించి తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో పంజం సుకుమార్‌రెడ్డి, వత్తలూరు సాయికిషోర్‌రెడ్డి, మండల కన్వీనర్లు శ్రీనివాసులురెడ్డి, సుధాకర్‌రాజు, జెడ్పీటీసీ రత్నమ్మ, మార్కెట్ చైర్మన్ సుబ్బరామరాజు, పట్టణ కన్వీనర్ సీహెచ్ రమేష్, మండల నాగేంద్ర, ప్రదీప్‌రెడ్డి, తుమ్మెద తిరుపాల్, వెంకటరెడ్డి, రాజేంద్ర, ఈశ్వరయ్య, మహేశ్వర్‌రెడ్డి, రత్తయ్య, మల్లికార్జునరెడ్డి, రౌఫ్, కరీముల్లా, సిద్దయ్య, గంగయ్య, శంకర, జనార్దన్‌రాజు, వినోద్ తదితరులతో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

రోజూ చెత్తను సేకరించాలి



పారిశుధ్య విభాగం అధికారులు, వార్డు కార్యదర్శులకు సూచనలిస్తున్న కమిషనర్

రాయచోటి అర్బన్ : పట్టణంలోని ప్రతి ఇంటి నుంచి రోజూ చెత్తను తప్పకుండా సేకరించాలని మున్సిపల్ కమిషనర్ గంగాప్రసాద్ పారిశుధ్య కార్మికులు, వార్డు కార్యదర్శులకు సూచించారు. గురువారం ఉదయం ఆయన పట్టణంలోని పలువార్డులలో పర్యటించి చెత్తసేకరణ తీరును పరిశీలించారు. చెత్తను కార్మికులు రోజూ తీసుకువెళుతున్నారా ? లేదా ? అంటూ ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు సైతం తమ ఇళ్లలోని చెత్తను మురుగు కాలువల్లో, రోడ్లపైన, ఖాళీస్థలాల్లో పారవేయకుండా చెత్తను తీసుకెళ్లే వాహనాల సిబ్బందికి, కార్మికులకు అందజేయాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఆర్‌ఐ మల్లికార్జున, పలు సచివాలయాల కార్యదర్శులు, పారిశుధ్య విభాగం అధికారులు పాల్గొన్నారు.

ఆ పాకలు.. మందుబాబులకు ఆవాసాలు



కుప్పలు తెప్పలుగా పడివున్న ఖాళీ మద్యం సీసాలు

రాయచోటి టౌన్ : జిల్లా కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయ సర్కిల్‌లో స్టాంప్ రైటర్లు తాత్కాలిక పాకలను ఏర్పాటు చేసుకున్నారు. ఉదయం దస్తావేజులు రాసే రైటర్లు ఉండే ఈ పాకలు.. సాయంత్రం ఆరు దాటితే మందుబాబులకు ఆవాసాలుగా మారుతున్నాయి. రాత్రి 11 వరకు మద్యం సేవిస్తూ కనిపిస్తున్నారు. పక్కనే మున్సిపల్ కార్యాలయ ప్రహరీ గోడ అడ్డంగా ఉండటంతో అక్కడే మద్యం సీసాలను వేస్తున్నారు. తరుచూ గొడవలు జరుగుతున్నట్టు ఆరోపణలు వస్తున్నాయి. జిల్లా కేంద్రంలో అసాంఘిక కార్యకలాపాలు జరుగకుండా చూడాల్సిన బాధ్యత పోలీసులపై ఎంతైనా ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

'ఫ్యామిలీ ఫిజిషియన్'కు విశేష స్పందన

నందలూరు(రాజంపేట) : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఫ్యామిలీ ఫిజిషియన్ ప్రోగ్రాంలో భాగంగా మండలంలోని నాగిరెడ్డిపల్లె అర్బన్‌లోని సచివాలయం- 2 పరిధి గురువారం ఇసుకపల్లెలో నిర్వహించిన వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. వైద్యాధికారి చంద్రశేఖర్‌రెడ్డి రోగులను పరీక్షించారు. 65 మందికి వైద్యసేవలు అందించారు. 45 మంది మధుమేహం, 31 మంది రక్తపోటు, 12 మంది కొలస్ట్రాల్, గర్భిణులు- 6, చంటిబిడ్డలు-4, వారి తల్లులు, 10 ఇతర జబ్బులతో బాధపడుతున్న వారికి వైద్య సేవలందించారు. మంచానికే పరిమితమైన నలుగురి ఇళ్ల వద్దకు వెళ్లి వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీ హిమబిందు, ఏఎన్‌ఎం విజయ, వెంకటసుబ్బయ్య, ఆశాలు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే 'జగనన్నే మా భవిష్యత్'



మాట్లాడుతున్న జెడ్పీ చైర్మన్ ఆకేపాటి

రాజంపేట రూరల్ : ప్రజా సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసమే జగనన్న మా భవిష్యత్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జెడ్పీ చైర్మన్ ఆకేపాటి అమరనాథరెడ్డి, ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డిలు తెలియజేశారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని సభా భవనంలో గురువారం మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాసులురెడ్డి అధ్యక్షతన మున్సిపల్ కౌన్సిలర్లు, జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా పాల్గొన్న జెడ్పీ చైర్మన్ ఆకేపాటి అమరనాథరెడ్డి, మేడా మల్లికార్జునరెడ్డిలు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు. 7వ తేదీ నుంచి 20వ తేదీ వరకు ప్రతి ఇంటికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను వివరించాలన్నారు. అదే విధంగా పలు సమస్యలను పరిష్కరించేందుకు అనువుగా ప్రతి ఇంటికీ వలంటీర్లు, గృహసారథులు, ప్రజాప్రతినిధులు వచ్చి సమస్యలను అడిగి తెలుసుకుంటారన్నారు. అన్ని విధాల రాష్ట్ర ప్రజలకు అండగా ఉంటున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఇంకా ప్రజలకు ఎటువంటి సేవలు అందించాలో తెలుసుకునేందుకు ఈ జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం ఎంతో దోహదపడుతుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎం జనార్దన్‌రెడ్డి, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు, జెడ్పీటీసీ, సర్పంచ్‌లు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

సివిల్ సప్లయ్స్ హమాలీల నిరసన

రాయచోటి అర్బన్ : రాష్ట్రవ్యాప్తంగా సివిల్ సప్లయ్స్ కార్పొరేషన్ పాయింట్లలో పనిచేస్తున్న హమాలీలకు పెరిగిన కూలీరేట్లను ఇవ్వాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు విశ్వనాథనాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో హమాలీలు కూలీరేట్ల పెంపుపై గురువారం కలెక్టరేట్ ఎదుట నిరసన ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా హమాలీలు సివిల్ సప్లయ్స్ కార్పొరేషన్‌ను నమ్ముకుని పనిచేస్తున్నారన్నారు. గతంలో స్టేజ్- 1 నుంచి మండల స్టాక్ పాయింట్‌లకు బియ్యం, అక్కడ నుంచి డీలర్‌షాపులకు బియ్యం సరఫరా జరిగేదన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం స్టేజ్- 1 స్టాక్‌పాయింట్ నుంచి నేరుగా డీలర్‌షాపులకే బియ్యం సరఫరా చేయడానికి ప్రభుత్వం పూనుకుందన్నారు. దీంతో రాష్ట్రవ్యాప్తంగా 5వేల హమాలీలు ఉపాధిని కోల్పోయి వారి కుటుంబాలు వీధిన పడతాయన్నారు. అనంతరం ఈ మేరకు జిల్లా జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారియాకు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో హమాలీలు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేయండి

నందలూరు(రాజంపేట) : జగనన్న మా భవిష్యత్తు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీపీ మేడా విజయభాస్కర్‌రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో జగనన్నే భవిష్యత్తు కార్యక్రమానికి సంబంధించి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాలను ఇంటింటికి తెలియజేసేలా కృషి చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. జగనన్న పాలనలో జరుగుతున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు తెలియజేయాలన్నారు. సమావేశంలో సచివాలయాల కన్వీనరు కరీముల్లాఖాన్(కలీం), వక్ఫ్ బోర్డు సెక్రటరీ అమీర్, ఎంపీటీసీ సుభాన్, మండల ఉపాధ్యక్షుడు నాయనపల్లె అనుదీప్, రాజంపేట డివిజన్ ఎస్సీ సెల్ మానటరింగ్ కమిటి సభ్యులు పెనుబాలనాగసుబ్బయ్య, జెసీఏ కన్వీనర్లు నాగభూషణం, పల్లెమాధవి, టంగుటూరు షావల్లి, గణేష్‌లు పాల్గొన్నారు.

సర్టిఫికెట్ల పరిశీలన

కడప కోటిరెడ్డిసర్కిల్ : ఏపీఎస్ ఆర్టీసీలో పనిచేస్తూ మృతి చెందిన ఉద్యోగుల కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకాల కింద వివిధ పోస్టుల భర్తీకి గాను గురువారం ఆర్‌ఎం కార్యాలయ కాన్ఫరెన్స్ హాలులో సర్టిఫికెట్ల పరిశీలన నిర్వహించారు. డిప్యూటీ చీఫ్ పర్సనల్ మేనేజర్ గజలక్ష్మి ఆధ్వర్యంలో అభ్యర్థుల సర్టికెట్లను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు 2016 నుంచి 2019 మధ్యకాలంలో మరణించిన ఉద్యోగుల కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకాలు చేపట్టనున్నామన్నారు. 40 మంది అభ్యర్థులు సర్టిఫికెట్ల పరిశీలనకు హాజరయ్యారన్నారు. వీరిలో జూనియర్ అసిస్టెంట్, ఆర్టీసీ కానిస్టేబుల్, డ్రైవర్లు, శ్రామిక్‌లుగా నియమించేందుకు తగిన చర్యలు చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు.

మసీదుల మరమ్మతుకు ఎంపీ గ్రాంట్స్

రాయచోటి : పట్టణంలోని మసీదుల మరమ్మతులకోసం ఎంపీ మిథున్‌రెడ్డి నిధుల నుంచి రూ. 42లక్షలను అందజేస్తున్నామని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని చోటీ కరీ మియా, అక్సా మసీదులలో గురువారం సాయంత్రం జరిగిన ఇఫ్తార్ విందులో ముస్లిం సోదరులతో కలిసి ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. చెక్కముక్కపల్లె పరిధిలోని చోటీ కరీ మియా మసీదుకు రూ. 2 లక్షలు, అలీమా బాద్ వీధిలోని అక్సా మసీదుకు రూ. 1 లక్షలు నిధులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మసీదుల అభివృద్ధికి, మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. పట్టణంలోని ఈద్గా ప్రహరీ గోడ నిర్మాణానికి రూ.18 లక్షలు, వజూఖానాకు రూ.10 లక్షలు నిధులు అందజేశామన్నారు. లక్కిరెడ్డిపల్లెలో ఈద్గా అభివృద్ధికి రూ.15 లక్షలు, శ్మశాన వాటిక అభివృద్ధికి రూ. 5 లక్షలు, చిన్నమండెంలో ఈద్గా అభివృద్ధికి రూ.10 లక్షల నిధులను అందజేశామన్నారు. దీంతో మసీదు కమిటీ సభ్యులు, ముస్లింలు, మైనార్టీలు ఎంపీ, ఎమ్మెల్యేలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాషా, వైస్ చైర్మన్ ఫయాజుర్ రెహమాన్, జడ్పీటీసీ వెంకటేశ్వర రెడ్డి, మదనపల్లె పరిశీలకుడు హబీబుల్లా ఖాన్, వైఎస్సార్‌సీపీ మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షుడు బేపారీ మహమ్మద్ ఖాన్, ఏపీఐఐసీ డైరెక్టర్ శ్రీనివాసులురెడ్డి, ఎంపీటీసీ రామచంద్రారెడ్డి, అన్నా సలీం, జాఫర్ అలీఖాన్, కొత్తపల్లె ఇంతియాజ్, సాధక్ అలీ, గవర్నర్, షేక్షా, అజ్మత్, జహీర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

హామీలను నేరవేర్చడంలో ఆదర్శం

సంబేపల్లె : జగనన్న పాలనలో సంక్షేమ విప్లవం కొనసాగుతుందని ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం గుట్టపల్లె ఆర్‌కేన గర్, కడియాలవాండ్లపల్లెలలో డీసీఎంఎస్ మాజీ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి, వైఎస్‌ఆర్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి చిదంబర్‌రెడ్డితో కలిసి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు. గ్రామంలోని ప్రతి గడపకు ఎమ్మెల్యే వెళ్లి సమస్యలపై ఆరా తీయడంతో పాటు ప్రభుత్వం నుంచి అందుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. గడపకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా అని ప్రజలకు అడిగి తెలుసుకున్నారు. ఎన్నికలలోని మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో దేశంలోనే ఆదర్శంగా సీఎం జగన్ నిలుస్తారన్నారు. స్థానికుల నుంచి సమస్యలు తెలుసుకొని పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ నాగశ్రీలక్ష్మీ, మండల కన్వీనర్ ఉదయకుమార్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు రవీంద్రనాయుడు, మాజీ సర్పంచ్ పాలవెంకట్రమణ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.